



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 12-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



# పల్లెల్లో పదవులు...
# పట్నంలో బిస్తరి

## - గ్రామ ప్రజలకు అందని ప్రజాప్రతినిధులు

**భూదాన్ పోచంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి):** గ్రామ ప్రజల ఓట్లతో గెలిచి గ్రామ పంచాయతీల్లో పదవులు చేపట్టిన కొందరు ప్రజాప్రతినిధులు, విధులు మాత్రం గ్రామాల్లో నిర్వహిస్తుండగా వారి నివాసం మాత్రం పట్టణాల్లో ఉండడం ప్రస్తుతం పలు గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో గ్రామాల్లోనే తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన నాయకులు, ఎన్నికల అనంతరం గ్రామాలకు దూరంగా ఉంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో తాగునీటి సమస్యలు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, రహదారుల మరమ్మతులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రజలకు

మిగతా 3లో...




## ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు
# నడపాలనేది ప్రజాప్రభుత్వ లక్ష్యం

-రైతు సంక్షేమమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక
- అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వానికి రాజకీయ భేదాలు లేవు
- రాష్ట్రంలో ప్రతి గ్రామం, ప్రతి రైతు, ప్రతి విద్యార్థి, ప్రతి మహిళ, ప్రతి యువకుడు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలను అందుకోవాలి
- అదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనా తత్వం
- తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం
-11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు
-రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,నీటి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్,జూలై 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్నబియ్యంతో పాటు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనని,ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది ప్రజాప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్డు రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లాలో రూ.21 కోట్ల వ్యయంతో కోదాడలో నూతన ఆర్టీసీ బస్ డిపో ..

3 లో..



## రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం
# ముక్కిపోతోంది

డీలర్ల సంఘం నాయకులు కోటయ్య

2 లో..

## డిసిసి కార్యదర్శిలుగా నంది కొండ రామేశ్వరి,గోపిశెట్టి రాంబాబు

**నిడమానూరు,జూలై11(ప్రజాజ్యోతి):** :నిడమానూరు మండలంలోని నందికొండవారి గూడెం గ్రామానికి చెందిన నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు నిడమానూరు మాజీ జెడ్పీటీసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి,వెంగన్నగూడెం గ్రామానికి చెందిన గోపిశెట్టి రాంబాబులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్..

మిగతా 2లో...



# అరుణోదయ నాగన్న ఆశయాలను కొనసాగిద్దాం

**- సంతాప సభలో నేతల పిలుపు**




భూదాన్ పోచంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి):పట్టణ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు సంతాప సభ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ, అరుణోదయ నాగన్న ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని పిలుపునిచ్చారు.నాగన్న తన జీవితాన్ని విప్లవ, సాంస్కృతిక ఉద్యమాలకు అంకితం చేశారని, రైతులు, కూలీలు, కార్మికులు, పీడిత ప్రజల సమస్యలపై ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి పోరాటాల వైపు నడిపించారని కొనియాడారు. కవి, గాయకుడు, రచయిత, కళాకారుడిగా విశిష్ట సేవలందించిన ఆయన సమసమాజ స్థాపనే లక్ష్యంగా చివరి శ్వాస వరకు ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న ఆదర్శ కమ్యూనిస్టు అని పేర్కొన్నారు.అరుణోదయ నాగన్న చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ, పి. బాలయ్య, రచ్చ వెంకటేష్, పి. వసంత తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యదర్శి గా పొదిల కృష్ణ నియామకం



హాలియా,జూలై11( ప్రజా జ్యోతి):హాలియా మున్సిపాలిటీ కి చెందిన సినియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జిల్లా సహాయ కార్యదర్శిపొదిల కృష్ణ ను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నల్లగొండ జిల్లా పున్నా కైలాష్ నేత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.నూతన జిల్లా కార్యదర్శిగా నియామకమైన పొదిల కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.పొదిల కృష్ణ నియామకం పట్ల అనుముల మండల,హాలియా పట్టణ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## డిసిసి కార్యదర్శులుగా నంది కొండ రామేశ్వరి,గోపిశెట్టి రాంబాబు



నిడమనూరు,జూలై11(ప్రజాజ్యోతి)::నిడమనూరు మండలంలోని నందికొండవారి గూడెం గ్రామానికి చెందిన నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు నిడమనూరు మాజీ జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి,వెంగన్నగూడెం గ్రామానికి చెందిన గోపిశెట్టి రాంబాబులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నల్లగొండ జిల్లా పున్నా కైలాష్ నేత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.నూతన జిల్లా కార్యదర్శిగా నియామకమైన నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి , నియామకం పట్ల నందికొండవారి గూడెం గ్రామంతో పాటు నిడమనూరు మండలంలోని, నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బిఎస్పి మర్రిగూడ మండల అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్య

**జిల్లా సమీక్షా సమావేశంలో నియామక పత్రం అందజేసిన పార్టీ నేతలు**



మర్రిగూడ, జులై 11(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో బహుజన సమాజ్ పార్టీ జిల్లా సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులు పూసపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపర్తి ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రాథోడ్ రవీందర్ నాయక్, లింగంపల్లి యాదగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మర్రిగూడెం మండలానికి సంబంధించి పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం, బిఎస్పి మర్రిగూడెం మండల నూతన అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్యను నియమిస్తున్నట్లు పార్టీ అధిష్టానం ప్రకటించింది. మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐతరాజు అభయందర్, జిల్లా కార్యదర్శి బొట్ట శివ కలిసి మారయ్యకు నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతా: నాగిళ్ల మారయ్యమర్రిగూడ మండల నూతన అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బహుజన సమాజ నిర్మాణం కోసం అంకితభావంతో పనిచేస్తానని, మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి బిఎస్పి నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు.. నాలుగు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలు

**నేరేడుచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య బృందం సేవలకు ప్రశంసలు**



పాలకవీడు, జులై 11(ప్రజా జ్యోతి ): నేరేడుచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. పున్న నాగిని నేతృత్వంలోని వైద్య బృందం ఒకే రోజు కేవలం నాలుగు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలు నిర్వహించి తల్లి, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడింది.మొదటి ప్రసవం దిర్శిచర్ల గ్రామానికి చెందిన శ్రీకన్య (భర్త: విజయ్)కు జరిగింది. రెండో కాన్పు కోసం పురిటి నొప్పులతో శుక్రవారం సాయంత్రం ఆసుపత్రికి చేరుకున్న ఆమెకు డా. పున్న నాగిని ఆధ్వర్యంలోని వైద్య సిబ్బంది వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు సురక్షితంగా సాధారణ ప్రసవం నిర్వహించగా, 3.5 కిలోల బరువున్న పండంటి మగబిడ్డ జన్మించాడు. తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఇదే సమయంలో పాలకవీడు మండలం అలింగపురం గ్రామానికి చెందిన శ్రీమతి అంజలి (భర్త: వెంకటేష్) మూడో కాన్పు కోసం ఆసుపత్రికి చేరుకున్నారు. ఆమెకు కూడా వైద్య బృందం అన్ని పరీక్షలు నిర్వహించి, రాత్రి 9.45 గంటలకు సురక్షితంగా సాధారణ ప్రసవం చేశారు. ఆమె కూడా 3.5 కిలోల బరువున్న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.అంజలి దంపతులకు మొదటి రెండు కాన్పుల్లో ఆడపిల్లలు జన్మించగా, మూడో కాన్పులో మగబిడ్డ జన్మించడంతో తండ్రి వెంకటేష్ ఆనందం వ్యక్తం చేశారు. వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డా. పున్న నాగిని మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ సహకారం జిల్లా వైద్యాధికారి ప్రోత్సాహం తో ప్రైవేట్ ఆసుపత్రులకంటే దీటుగా ప్రసూతి గదికి కావలసిన అన్నీ రకాల పరికరాలు, సౌకర్యాలు కల్పించడం వలన గర్భిణీ స్త్రీలు ఏ సమయంలో సాధారణ ప్రసవం కోసం వచ్చి నా ధైర్యంగా సాధారణ, సురక్షిత ప్రసవాలు చేయగలుగుతున్నాము గర్భిణులు ప్రసవ సమయం దగ్గరపడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ప్రసూతి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.స్థానిక ప్రజలు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను అభినందిస్తూ, వైద్యాధికారి డా. పున్న నాగిని, ఆమె బృందాన్ని ప్రశంసించారు.

# రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ముక్కిపోతోంది

**డీలర్ల సంఘం నాయకులు కోటయ్య**





అనంతగిరి జూలై 11 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపడుతున్నది.సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యాన్ని తిరిగి వెనక్కి తీసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అనంతగిరి మండల డీలర్ల సంఘం నాయకులు కోటయ్య ఆరోపిస్తున్నారు.శనివారం ఒక పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్కార్డు లబ్ధిదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీ చేపడుతున్నది. సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యాన్ని తిరిగి వెనక్కి తీసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని పలువురు రేషన్ డీలర్లు వారు ఆరోపిస్తున్నారు. దీంతో రేషన్ దుకాణాల్లోపాత దొడ్డు బియ్యం అలాగే ముక్కిపోతున్నాయి.మండలంలోని 23 రేషన్ షాపులు ఉండగా నా వద్ద సుమారు 17 క్వింటాలు దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయి. దొడ్డు బియ్యం నిల్వలు నెలల తరబడి పేరుకుపోయి పురుగులు పడి ముక్కిపోతున్నాయి. వర్షాలతో బియ్యం నిల్వలను భద్రపరచటానికి ఇబ్బంది పడుతున్నామన్నారు మరో పక్క ఎలుకలు, పందికొక్కులు, లక్క పురుగుల బెడద ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇరుకు గదులు ఉండటంతో తాజాగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం, పాతదొడ్డు బియ్యం కలిపి ఒకే చోట వేయాల్సి వస్తోందని, తెలిపారు దొడ్డు బియ్యాన్ని త్వరగా వెనక్కి తీసుకోకుంటే దొడ్డిబియ్యం మరియు సన్న బియ్యం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని వాపోయారు. పాత బియ్యం తరగిపోతే ఆ నష్టాన్ని ఎవరు భరించాలని రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఆందోళన చెందుతున్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఎరుకల వెంకటయ్య



చింతపల్లి జులై 11(ప్రజాజ్యోతి): డీసీసీ జనరల్ సెక్రటరీగా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరుకల వెంకటయ్య గౌడ్ రెండోసారి ఎన్నిక అయిన శుభసందర్భంగా మోదుగులమల్లెపల్లి గ్రామ సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పల్లెల్లో పదవులు... పట్నంలో బిస్తరి

**- గ్రామ ప్రజలకు అందని ప్రజాప్రతినిధులు**






**భూదాన్ పోచంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి):** గ్రామ ప్రజల ఓట్లతో గెలిచి గ్రామ పంచాయతీల్లో పదవులు చేపట్టిన కొందరు ప్రజాప్రతినిధులు, విధులు మాత్రం గ్రామాల్లో నిర్వహిస్తుండగా వారి నివాసం మాత్రం పట్టణాల్లో ఉండడం ప్రస్తుతం పలు గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో గ్రామాల్లోనే తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన నాయకులు, ఎన్నికల అనంతరం గ్రామాలకు దూరంగా ఉంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో తాగునీటి సమస్యలు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, రహదారుల మరమ్మతులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రజలకు ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధుల సహకారం అవసరం ఉంటుంది. అయితే వారు ఎక్కువగా పట్టణాల్లోనే ఉంటుండటంతో చిన్న చిన్న సమస్యలు కూడా రోజుల తరబడి పరిష్కారం కాకుండా పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయనిగ్రామస్థులు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తమ ప్రజాప్రతినిధులను సంప్రదించేందుకు ప్రయత్నించినా, వారు గ్రామంలో లేకపోవడంతో అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. పండుగలు, అధికారిక సమావేశాలు లేదా ప్రత్యేక కార్యక్రమాల సమయంలో మాత్రమే గ్రామాలకు వచ్చి, మిగిలిన రోజుల్లో పట్టణాల్లోనే ఉంటున్నారని ఆరోపిస్తున్నారు.గ్రామ ప్రజలతో నిరంతరం మమేకమై ఉంటేనే వారి సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పలువురు సామాజిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లోనే ఎక్కువ సమయం గడపడం వల్ల ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, ప్రజలతో సమన్వయం మరింత మెరుగుపడుతుందని పేర్కొంటున్నారు.అయితే, ప్రతి ప్రజాప్రతినిధి పరిస్థితి ఒకేలా ఉండదని కూడా గమనించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగం, వ్యాపారం లేదా ఇతర వ్యక్తిగత కారణాల వల్ల కొందరు పట్టణాల్లో నివసించినప్పటికీ, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తే ప్రజలకు ఇబ్బందులు ఉండవని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.గ్రామ ప్రజల ఆశయం ఒక్కటే... “పదవి ఉన్న చోటే ప్రజాప్రతినిధి ఉండాలి. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండిసమస్యలను పరిష్కరించాలి. ”ఇదేగ్రామాభివృద్ధికి,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవ డానికి నిజమైన మార్గమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది ప్రజాప్రభుత్వ లక్ష్యం

-రైతు సంక్షేమమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

- అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వానికి రాజకీయ భేదాలు లేవు

- రాష్ట్రంలో ప్రతి గ్రామం, ప్రతి రైతు, ప్రతి విద్యార్థి, ప్రతి మహిళ, ప్రతి యువకుడు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలను అందుకోవాలి

- అదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనా తత్వం

- తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం

-11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు

-రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,నీటి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి






**హుజూర్ నగర్,జూలై 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్నబియ్యంతో పాటు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనని,ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది ప్రజాప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్డు రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లాలో రూ.21 కోట్ల వ్యయంతో కోదాడలో నూతన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి, హుజూర్‌నగర్ బస్ స్టాండ్ ఆధునికీకరణ పనులకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపనలు చేసిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు...రైతు సంక్షేమమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని రెడ్లకుంట, ఆర్--9, శాంతినగర్ ఎత్తిపోతల పథకాలతో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టు మేజర్, మైనర్ కాలువలకు లైనింగ్ పనులు చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హుజూర్‌నగర్--కోదాడలను శాశ్వత సాగునీటి భరోసా కలిగిన పచ్చని వ్యవసాయ ప్రాంతాలుగా మార్చడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో కూడా చారిత్రాత్మక పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల, రూ.50 కోట్లతో జవహర్ నవోదయ పాఠశాల, రూ.26 కోట్లతో సిటీ స్కాన్ సౌకర్యంతో కూడిన 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి, యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అందించే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కోదాడ పురపాలక సంఘాన్ని ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, పట్టణ సుందరీకరణ వంటి రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపారు.హుజూర్‌నగర్, కోదాడ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలు మాత్రమే కాదని, ప్రజాస్వామ్య విలువలకు అండగా నిలిచిన రాజకీయ చైతన్యానికి ప్రతీకలని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి లక్షా ఐదు వేలకుపైగా,కోదాడలో లక్ష ఓట్లకు పైగా వచ్చిన భారీ మెజారిటీ ప్రజలు అభివృద్ధి రాజకీయాలకు ఇచ్చిన అపూర్వ తీర్పుగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.అభివృద్ధి విషయంలో మా ప్రభుత్వానికి రాజకీయ భేదాలు లేవు. ప్రతి గ్రామం, ప్రతి రైతు, ప్రతి విద్యార్థి, ప్రతి మహిళ, ప్రతి యువకుడు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. అదే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తత్వం. హుజూర్‌నగర్--కోదాడలను తెలంగాణలోనే ఆదర్శ అభివృద్ధి నమూనాలుగా నిలబెట్టే వరకు మా ప్రయాణం ఆగదని లక్షలాది ప్రయాణికులకు ఆధునీకరణమైన బస్ స్టేషన్ అందుబాటులోకి తేవడం మాకు గర్వకారణమని మంత్రి కెప్టెన్ ఉత్తమ్ పేర్కొన్నారు.రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూతెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించమని, ఇప్పటివరకు 11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు జరిగాయని,2800 నూతన బస్సులు కొనుగోలు చేశామన్నారు.3500 మందికి ఆర్టీసీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.ప్రతి రోజు 60 లక్షల కిలోమీటర్లు నడిపిస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు కండక్టర్లకు ఇతర కార్మికులకు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు.హుస్నాబాద్ లో ప్రాజెక్ట్ కట్టడానికి రెండు వందల కోట్ల రూపాయలు భూసేకరణకు కేటాయించిన మంత్రి ఉత్తమ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఒక వైపు కాళేశ్వరం కూలిపోతుంటే మరో సారి మూడు నెలలు మంత్రి పదవి కేటాయించాలంటు మాజీ మంత్రి హరీష్ రావును ఎద్దేవ చేశారు.నిపుణులు కాళేశ్వరం కూలిపోతుందని చెపుతుంటే బిఆర్ఎస్ నాయకులు అధికారం పోయిందని పెద్ద మాటలు మాట్లాడుతున్నారు.. గతంలో నీటి పారుదల శాఖ చేసిన మంత్రుల కంటే ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం కష్టపడుతున్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి,ఎండీ నాగిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్లు దొంతగాని శ్రీనివాస్,ఏర్నేని కుసుమబాబు, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి, సంపత్ రెడ్డి,సులువ నాగలక్ష్మి చందు,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

